ఇలా చదివితే.. సివిల్స్ సాధ్యమా?

డిగ్రీ చదివి సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న మా అబ్బాయి రోజూ 8 గంటలు చదువుతాడు. రాత్రులు ఫోన్లో వీడియో గేమ్‌లు ఆడతాడు. వారాంతాల్లో స్నేహితులతో సినిమాలకు వెళుతుంటాడు. ఈ సన్నద్ధత సరిపోదని చెబుతున్నా వినడు. ఏం చేయమంటారు? - లావణ్య

■ ఈ సమస్య మీ ఒక్కరిదే కాదు. చాలామంది తల్లిదండ్రులు ఎదుర్కొంటున్నదే! ఈ సమస్యకు పరిష్కారం చెప్పడం తేలికే కానీ, దాని అమలులో చాలా ఇబ్బందులున్నాయి. మీ అబ్బాయి డిగ్రీ చదివి, సివిల్స్‌కు సన్నద్ధం అవుతున్నాడంటే, అతడికి కనీసం 22 సంవత్సరాలు ఉండొచ్చు. ఆ వయసు పిల్లల్ని నియంత్రించాలి అనుకోవడమే అసలు సమస్య. సివిల్స్ సన్నద్ధత అనేది అతని ఆశయమా? మీ ఆశయమా? ఒకవేళ, అది అతని ఆశయమే అయితే ఒకసారి మాట్లాడి చూడండి. చాలా సందర్భాల్లో సమస్య పరిష్కారం కాకపోగా జటిలం అయ్యే అవకాశాలూ ఉంటాయి కాబట్టి, తెగేవరకు లాగకుండా జాగ్రత్తగా మాట్లాడండి. అలా మాట్లాడటంలో మీకే మైనా ఇబ్బంది ఉంటే, మీ బంధువుల్లో మీ అబ్బాయికి బాగా నచ్చినవారితో మాట్లాడించండి. అలా కూడా కుదరని పక్షంలో, మీ అబ్బాయి స్నేహితులు ఎవరైనా ఉంటే, వారితో మాట్లాడించండి, లేదా మీ అబ్బాయికి నచ్చిన ఉపాధ్యాయులతో లేదా అధ్యాపకులతో మాట్లాడించే ప్రయత్నం చేయండి. చివరి ప్రయత్నంగా ఎవరైనా కౌన్సెలర్ దగ్గరకు తీసుకువెళ్ళండి. వీటన్నింటికి ముందు మీ అబ్బాయికి సివిల్స్ పరీక్ష రాయడానికి అవసరమైన ప్రేరణ ఉందో, లేదో నిర్ధరించుకోండి. అందుకోసం, ఇప్పటికే సివిల్స్‌లో ర్యాంకు సాధించినవారితో మాట్లాడించి చూడండి.

ఈ మధ్య కాలంలో చాలామంది పిల్లలు ఉద్యోగం చేయడం లేదని చెప్పడం ఇష్టం లేక, సివిల్స్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నామని చెబుతున్నారు. పైన చెప్పిన వాటిలో మీ అబ్బాయి సమస్యకు ఏది సరైన పరిష్కారమో మీరే నిర్ధరించుకోండి. రాత్రులు సోషల్ మీడియాలో ఉండటం, వీడియో గేమ్స్ ఆడటం, ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం, వారాంతాల్లో సినిమాలు చూడటం.. ఈతరం పిల్లల్లో దాదాపుగా సహజం అయిపోయింది. ముఖ్యంగా 2000 సంవత్సరానికి అటూ, ఇటుగా పుట్టిన పిల్లల్లో చాలామంది ఇలానే ఉన్నారు. మీ అబ్బాయిని ప్రత్యేకంగా చూడకండి. ఈ తరం పిల్లల్లో ఉన్న మరో ముఖ్యమైన లక్షణం ఏంటంటే- వారికి నచ్చినదాన్ని సాధించడానికి ఎంత కష్టమైనా పడతారు. ఇష్టం లేకపోతే, లక్షల రూపాయల ఉద్యోగాన్ని కూడా మరో ఆలోచన లేకుండా వదిలివేయగలరు.

మీ అబ్బాయి భవిష్యత్తు గురించి ఎక్కువగా దిగులు పడకండి. చివరిగా- సివిల్స్ పరీక్షకు ఎన్ని గంటలు చదవాలి అనే ప్రామాణికాలు ఏమీ ఉండవు. ఎంతసేపు చదవాలి అనేది, మీ అబ్బాయి మేధా సామర్థ్యం, ఎంచుకొన్న ఆప్షనల్, జ్ఞాపకశక్తి, విశ్లేషణ శక్తి, ప్రేరణ లాంటి చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొంతమంది పిల్లలు ఎక్కువసేపు చదవకపోయినా సంగ్రహణ శక్తి ఎక్కువగా ఉంటుంది. మరికొంతమందికి ఎంతసేపు చదివినా అర్థం కాకపోవచ్చు. మీ అబ్బాయి ఏ రకానికి చెందినవాడో తెలుసుకోండి. సివిల్స్ కోచింగ్‌లో నిపుణులైన వారితో మాట్లాడి మీ సందేహాలను నివృత్తి చేసుకోండి.

- ప్రా. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

సాధారణ డిగ్రీతో ఐఐటీల్లోకి

ఐఐటీలంటే ఇంజినీరింగ్ చదువులు మాత్రమే కాదు. ఈ సంస్థలు ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సులను పలు సబ్జెక్టుల్లో అందిస్తున్నాయి. సాధారణ డిగ్రీతో వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సుల్లో ప్రవేశానికి జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్ (జామ్) రాయాలి. ఇటీవలే ప్రకటన వెలువడింది. ఐఐటీల్లోనే కాకుండా ఐఐఎస్సీ, ఎన్ఐటీలు, ఐఐఎస్ఈఆర్‌ల్లో చదవడానికి జామ్ స్కోరు దారి చూపుతుంది. అన్ని సంస్థల్లోనూ 5000కు పైగా సీట్లు ఉన్నాయి.

బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, జియాలజీ, మ్యాథమెటిక్స్, మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్‌ల్లో.. ఎమ్మెస్సీ, ఎమ్మెస్సీ (టెక్), ఎం.ఎస్.(రిసెర్చ్), ఎమ్మెస్సీ-ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ, జాయింట్ ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ, ఎమ్మెస్సీ- పీహెచ్‌డీ డ్యూయల్ డిగ్రీ పేర్లతో పలు కోర్సులను 21 ఐఐటీలు అందిస్తున్నాయి. వీటిలో 3000 సీట్లు ఉన్నాయి. జామ్-2024ను ఐఐటీ మద్రాస్ నిర్వహిస్తోంది.

అభ్యర్థులు ఒకటి లేదా గరిష్ఠంగా రెండు సబ్జెక్టుల్లో పరీక్ష రాసుకోవచ్చు. సెషన్-1లో ఒకటి, సెషన్-2లో మరొక సబ్జెక్టు ఎంచుకోవచ్చు. సెషన్-1లో బయోటెక్నాలజీ, మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహిస్తారు. రెండో సెషన్‌లో.. కెమిస్ట్రీ, జియాలజీ, మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల్లో పరీక్షలు ఉంటాయి. ఐఐఎస్సీ, ఐఐఎస్ఈఆర్‌లు, ఎన్ఐటీలు, ఇతర సంస్థల్లోని 2000 సీట్లకూ జామ్ స్కోరే ప్రామాణికం. జామ్‌లో 60 శాతం మార్కులు పొందిన వారికి సీటు దక్కడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. జామ్‌తో ప్రవేశం కల్పిస్తోన్న పలు సంస్థలు ప్రతి నెలా స్టైపెండ్‌నూ అందిస్తున్నాయి. మేటి అవకాశాలు ఆశించేవారు, పరిశోధనల దిశగా అడుగులు వేయాలి అనుకున్నవారు జామ్‌కు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది.

చేరటానికి ఏ అర్హత?

ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సరిపోతుంది. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు అన్ని సంస్థలూ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ కోర్సులను ఎమ్మెస్సీలో భాగంగా అందిస్తున్నాయి. పలు ఐఐటీలు, ఐఐఎస్సీలో కెమిస్ట్రీ కోర్సులకు డిగ్రీలో కెమిస్ట్రీ సరిపోతుంది. కొన్నింటికి డిగ్రీ కెమిస్ట్రీతోపాటు ఇంటర్‌లో మ్యాథ్స్ తప్పనిసరిగా చదివుండాలి. ఐఐటీ గాంధీనగర్‌కు ఎలాంటి నిబంధనలూ లేవు. మ్యాథ్స్, ఫిజిక్స్, జియాలజీ పీజీ కోర్సులకు డిగ్రీ స్థాయిలో ఆ సబ్జెక్టులు చదవడం తప్పనిసరి. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీని ఐఐటీ- బాంబే, ఇండౌర్ అందిస్తున్నాయి. వీటికోసం గ్రాడ్యుయేట్లు ఎవరైనా పోటీ పడవచ్చు. ఎమ్మెస్సీ ఎకనామిక్స్ కోర్సు ఐఐటీ దిల్లీ, రవుర్కెలాలో ఉంది. దిల్లీలో ఈ కోర్సులో చేరడానికి బీఏ, బీకాం, బీఎస్సీ, బీటెక్ విద్యార్థులు పోటీ పడవచ్చు. రవుర్కెలాలో అయితే బీఈ/బీటెక్ లేదా డిగ్రీ స్థాయిలో ఎకనామిక్స్/మ్యాథ్స్ చదివుండాలి.

పరీక్ష తీరిలా..

ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. వ్యవధి 3 గంటలు. ఆంగ్ల మాధ్యమంలో ప్రశ్నపత్రం ఉంటుంది. ఏ సబ్జెక్టు ప్రశ్నపత్రంలోనైనా మొత్తం ఆబ్జెక్టివ్ 60 ప్రశ్నలు ఉంటాయి. వీటికి వంద మార్కులు. మూడు విభాగాల్లో ప్రశ్నలు అడుగుతారు. అవి.. మల్టిపుల్ ఛాయిస్, మల్టిపుల్ సెలెక్ట్, న్యూమరికల్ సమాధాన ప్రశ్నలు. వీటిని ఎ,బి,సి సెక్షన్లుగా విభజించారు.

సెక్షన్-ఎ: ఇందులో మొత్తం 30 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు వస్తాయి. వీటిలో ఒక మార్కు ప్రశ్నలు పది, రెండు మార్కుల ప్రశ్నలు ఇరవై వస్తాయి. ఒక్కో ప్రశ్నకు 4 ఆప్షన్లు ఇస్తారు. వీటిలో ఒకటి మాత్రమే సరైన సమాధానం ఉంటుంది. రుణాత్మక మార్కులు ఉన్నాయి. ఒక మార్కు ప్రశ్నకు 1/3, రెండు మార్కుల ప్రశ్నలకు 2/3 మార్కులు తగ్గిస్తారు.

సెక్షన్-బి: ఇందులో పది మల్టిపుల్ సెలక్ట్ ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. నాలుగు ఆప్షన్లు ఇస్తారు. వీటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆప్షన్లు సరైన సమాధానాలుగా ఉండవచ్చు. సరైన ఆప్షన్/ఆప్షన్లను గుర్తిస్తేనే పూర్తి మార్కులు వస్తాయి. పాక్షిక సమాధానానికి మార్కులు కేటాయించరు. రుణాత్మక మార్కులు లేవు.

సెక్షన్-సి: ఇందులో 20 న్యూమరికల్ ఆన్సర్ ప్రశ్నలు వస్తాయి. వీటికి వాస్తవ సంఖ్య సమాధానంగా ఉంటుంది. ఈ ప్రశ్నలకు ఆప్షన్లు ఉండవు. ఒక మార్కు ప్రశ్నలు పది, రెండు మార్కుల ప్రశ్నలు పది వస్తాయి. రుణాత్మక మార్కులు లేవు.

సన్నద్ధత ఎలా?

సాధారణంగా ఐఐటీల్లో సీటు పొందడమంటే కష్టమనే భావన ఉంటుంది. ఇంజినీరింగ్ విషయంలో ఈ అభిప్రాయం చాలావరకు వాస్తవమే కావచ్చు. కానీ ఎమ్మెస్సీ కోర్సులకు మాత్రం సాధారణ విద్యార్థికి అవకాశం దక్కుతుంది. అందువల్ల బాగా సన్నద్ధమయ్యేవారు విజయవంతం కావచ్చు.

విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలకు, జామ్‌కు మధ్య వ్యత్యాసం ఉంటుంది. దీన్ని గ్రహించి, సన్నద్ధతను అందుకు తగ్గట్టుగా అమలు చేయడం ప్రధానం.

- జామ్‌లో.. ప్రాథమికాంశాలకు ప్రాధాన్యం ఎక్కువ. అందువల్ల పరీక్ష రాసే సబ్జెక్టులో అధ్యయనం వీటితోనే ప్రారంభించాలి. ముందుగా కింది తరగతుల పాఠ్యపుస్తకాలు బాగా చదివి, ఆ తర్వాత యూజీ(డిగ్రీ) స్థాయి పుస్తకాలపై దృష్టి పెట్టాలి.
- అభ్యర్థికి సబ్జెక్టులో ఉన్న విస్తృత అవగాహనను పరిశీలించేలా ప్రశ్నలు వస్తాయి. అయితే ఇవి నేరుగా ఉండవు. పలు అంశాలు జోడించి ప్రశ్నగా రూపొందిస్తారు. సబ్జెక్టుల్లో అవగాహన, అనువర్తన, విశ్లేషణ, పరిజ్ఞానం పరీక్షించేలా ఇవి వస్తాయి. అందువల్ల సమగ్ర అధ్యయనం తప్పనిసరి. పూర్తిగా అవగాహన ఉంటేనే సరైన సమాధానం రాయగలరు.
- సబ్జెక్టు/ పేపర్లవారీ సిలబస్ వివరాలను జామ్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. వాటిని పరిశీలించి..ఆ ప్రాధాన్యం ప్రకారం పాఠ్యపుస్తకాల్లోని అంశాలు అధ్యయనం చేయాలి. సిలబస్‌లో ప్రస్తావించిన అంశాలు పాఠ్యపుస్తకంలో లేకపోతే రిఫరెన్స్ పుస్తకాలను ఆశ్రయించాలి.
- సన్నద్ధతలో పాతప్రశ్నపత్రాలు దిక్సూచిలా ఉపయోగపడతాయి. వీటి నుంచి.. ప్రశ్నల తీరు, సంబంధిత సబ్జెక్టుల్లో పాఠ్యాంశాలవారీ పరీక్షలో లభిస్తోన్న ప్రాధాన్యం, ప్రశ్నల స్థాయి తెలుసుకోవచ్చు. వేటిని చదవాలి, ఎలా సన్నద్ధం కావాలో స్పష్టత వస్తుంది. పరీక్షపై అవగాహన ఏర్పరచుకోవచ్చు. జామ్ వెబ్‌సైట్‌లో పాత ప్రశ్నపత్రాలు పొందుపరిచారు. వాటన్నింటినీ బాగా చదువుకున్నవారు విజయానికి దగ్గర్లో ఉన్నట్లే.
- అధ్యయనం పూర్తయిన తర్వాత పరీక్షకు నెల ముందు నుంచీ వీలైనన్ని నమూనా ప్రశ్నపత్రాలను సాధన చేయాలి. వీటి ఫలితాలు సమీక్షించుకుని, సన్నద్ధతను మెరుగుపరచుకోవాలి.
- జామ్ వెబ్‌సైట్‌లో మాక్ టెస్టు అందుబాటులో ఉంచుతారు. దాన్ని తప్పకుండా రాయాలి.
- సీయూ సెట్ పీజీ ప్రశ్నపత్రాలు, గతంలో వివిధ కేంద్రీయ విశ్వవిద్యాలయాలు నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాలూ సాధన చేయడం మంచిదే.

ముఖ్య వివరాలు

ఆన్‌లైన్ దరఖాస్తులు: సెప్టెంబరు 5 నుంచి అక్టోబరు 13 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఒక పేపర్‌కి రూ.900 రెండు పేపర్లకు రూ.1250. మిగిలిన అభ్యర్థులు అందరికీ ఒక పేపర్‌కు రూ.1800. రెండు పేపర్లకు రూ.2500
పరీక్ష తేదీ: ఫిబ్రవరి 11
ప్రవేశపత్రాలు: జనవరి 8 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, వరంగల్, గుంటూరు, ఒంగోలు, కరీంనగర్, ఖమ్మం.
ఫలితాలు: మార్చి 22న ప్రకటిస్తారు.
వెబ్‌సైట్: https://jam.iitm.ac.in/Test_Paper.php

చదవాల్సినవి..

కెమిస్ట్రీ: ఫిజికల్, ఆర్గానిక్ విభాగాలకు ప్రాధాన్యమివ్వాలి. ఆర్గానిక్ విభాగంలో జనరల్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, రియాక్షన్ మెకానిజం, స్పెక్ట్రోస్కోపీ, స్టీరియో కెమిస్ట్రీ, నేమ్డ్ రియాక్షన్, రియేజెంట్స్ తదితర పాఠ్యాంశాలను అనువర్తిత ధోరణిలో అధ్యయనం చేయాలి. ఫిజికల్ కెమిస్ట్రీలో క్వాంటమ్ కెమిస్ట్రీ, థర్మోడైనమిక్స్, కెమికల్ కైనెటిక్స్, ఎలక్ట్రో కెమిస్ట్రీ, సాలిడ్ స్టేట్ అంశాలను బాగా చదవాలి. ఇనార్గానిక్‌లో సంశ్లిష్ట సమ్మేళనాలు, ఎనలిటికల్ కెమిస్ట్రీ, రసాయన బంధం అంశాలపై దృష్టి సారించాలి.

ఫిజిక్స్: ఫిజికల్ ఆప్టిక్స్, క్వాంటమ్ మెకానిక్స్, థర్మోడైనమిక్స్, వేవ్స్ అండ్ ఆసిలేషన్స్, హీట్, ఆప్టిక్స్, మోడ్రన్ ఫిజిక్స్, న్యూక్లియర్ ఫిజిక్స్, అటామిక్ ఫిజిక్స్, క్వాంటమ్ థియరీ, స్పెక్ట్రోస్కోపీ అంశాలను బాగా చదవాలి.
మ్యాథ్స్: మ్యాట్రిక్స్, డెరివేటివ్స్, కాలిక్యులస్, వెక్టార్స్, ట్రిగనోమెట్రీ, కోఆర్డినేట్ జామెట్రీలపై అధిక దృష్టి సారించాలి.
బయోటెక్నాలజీ: బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు వస్తాయి. వీటిలో మ్యాథ్స్, ఫిజిక్స్ అంశాలను ఇంటర్మీడియట్ స్థాయిలో చదవాలి. బయాలజీ, కెమిస్ట్రీ అంశాలను డిగ్రీ స్థాయిలో అధ్యయనం చేయాలి.
జియాలజీ: ప్లానెట్ ఎర్త్, జియోమార్ఫాలజీ, స్ట్రక్చరల్ జియాలజీ, పాలియాంథాలజీ, స్ట్రాటిగ్రఫీ, మినరాలజీ, పెట్రోలజీ, ఎకనామిక్ జియాలజీ, అప్లయిడ్ జియాలజీ అంశాలు అధిక ప్రాధాన్యంతో చదవాలి.
స్టాటిస్టిక్స్: మ్యాథ్స్ అంశాలతోపాటు ప్రాబబిలిటీ, వివిధ డిస్ట్రిబ్యూషన్లు, లిమిట్ థీరమ్, ఎస్టిమేషన్, హైపోథీసిస్ అంశాలపై దృష్టి సారించాలి.
ఎకనామిక్స్: మైక్రో ఎకనామిక్స్, మ్యాక్రో ఎకనామిక్స్, ఇండియన్ ఎకానమీ, స్టాటిస్టిక్ ఎకానమీ, మ్యాథమెటికల్ ఎకానమీ అంశాలను విస్తృత స్థాయిలో అధ్యయనం చేయాలి.

సన్నద్ధత

నోటిఫికేషన్‌లో పేర్కొన్న సిలబస్‌లోని అంశాలనే చదివి, సాధన చేయాలి. పార్ట్-1లో 50 ప్రశ్నలే ఉన్నప్పటికీ.. దీన్ని నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదు. ఎందుకంటే దీంట్లోనూ 35 శాతం కనీసార్హత మార్కులు సాధించడం తప్పనిసరి. ఈ పార్ట్‌లోని ప్రశ్నలు అభ్యర్థి తార్కిక, విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షించేలా ఉంటాయి.

- పార్ట్-2లో సంబంధిత విభాగానికి చెందిన.. టెక్నికల్/ ప్రొఫెషనల్ పరిజ్ఞానాన్ని పరీక్షించే 100 ప్రశ్నలు అడుగుతారు. చదివిన సబ్జెక్టుల నుంచే ఈ ప్రశ్నలు వస్తాయి కాబట్టి వాటి మీద గట్టి పట్టు సాధించాలి. ప్రధానాంశాలను పునశ్చరణ చేసుకుంటే ప్రయోజనం ఉంటుంది.
- బ్యాంక్, రైల్వే పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను సాధన చేయాలి.
- మాక్‌టెస్ట్‌లు రాయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. జవాబులను సరిచూసుకోవాలి. వెనకబడిన అంశాలపై దృష్టిని కేంద్రీకరించి వాటిని ఎక్కువగా సాధన చేయాలి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఫైనాన్షియల్ అనాలిసిస్

సంస్థ: జీన్ లిథోస్ అండ్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.9,000
దరఖాస్తు గడువు: సెప్టెంబర్ 1
అర్హతలు: ఫైనాన్షియల్ అనాలిసిస్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/392eaf

ఆపరేషన్స్

సంస్థ: జెమా ఎడ్యుకేషన్ టెక్నాలజీ
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: సెప్టెంబర్ 1
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/fca7a9

వీడియో మేకింగ్/ ఎడిటింగ్

సంస్థ: మొహితె కన్సల్టెన్సీ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 31
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ అఫెక్ట్స్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2e2a84

టెక్నికల్ సర్వేయింగ్

సంస్థ: లెసొకొ టెక్నాలజీస్ **స్టైపెండ్:** నెలకు రూ.7500 **దరఖాస్తు గడువు:** ఆగస్టు 31 **అర్హతలు:** టెక్నికల్ సర్వేయింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/7275fc

ఫండ్ రైజింగ్

సంస్థ: ముస్కురాహత్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 31
అర్హతలు: ఫండ్ రైజింగ్ నైపుణ్యం
☛ internshala.com/i/b2bdef

బెల్‌లో కొలువులు

బెంగళూరులోని నవరత్న సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) 63 పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. పోస్టును బట్టి సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ డిప్లొమా, ఐటీఐ, బీకాం, బీబీఎం, పదోతరగతి పాసైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

మొత్తం 63 పోస్టుల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రెయినీ (కంప్యూటర్ సైన్స్)-10, సివిల్-6; టెక్నీషియన్ సి (ఎలక్ట్రానిక్ మెకానిక్)-27, ఫిట్టర్-12, ఎలక్ట్రికల్-3, డ్రాఫ్ట్స్‌మ్యాన్ (మెకానికల్)-2; జూనియర్ అసిస్టెంట్-3 ఉన్నాయి.

అన్ని పోస్టులకూ గరిష్ఠ వయసు 28 సంవత్సరాలు ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10 ఏళ్ల సడలింపు ఉంటుంది. జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.250. ఆన్‌లైన్ విధానంలో చెల్లించాలి. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు లేదు.

1. ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రెయినీ: సంబంధిత విభాగాల్లో అభ్యర్థులు మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా పూర్తిచేయాలి. జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 60 శాతం మార్కులతో, ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో డిప్లొమా పాసవ్వాలి. ఎంపికైన అభ్యర్థులకు 6 నెలల శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణ కాలంలో నెలకు రూ.10,000 స్టైపెండ్ చెల్లిస్తారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకుని.. గ్రేడేషన్ టెస్ట్ పాసైనవారిని రెగ్యులర్ పే స్కేల్‌తో ఉద్యోగంలోకి తీసుకుంటారు.

2. టెక్నీషియన్-సి: పదోతరగతితోపాటు ఐటీఐ పాసవ్వాలి. ఏడాది అప్రెంటిస్ ట్రెయినింగ్ పూర్తిచేయాలి. సంబంధిత విభాగంలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ ఉండాలి. లేదా పదో తరగతి పాసై సంబంధిత విభాగంలో మూడేళ్ల నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేయాలి. జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 60 శాతం మార్కులతో, ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో పాసవ్వాలి.

3. జూనియర్ అసిస్టెంట్: మూడేళ్ల బీకామ్/బీబీఎం పాసవ్వాలి. జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 60 శాతం మార్కులతో, ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో పాసవ్వాలి.

ఈ మూడు పోస్టులకూ దరఖాస్తు చేసేవాళ్లు కర్ణాటక ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లో పేరును రిజిస్టర్ చేసుకోవడం తప్పనిసరి. ఈ పోస్టులకు అనుభవం అవసరం లేదు.

ఎంపిక: అర్హతల ఆధారంగా అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌ను తయారుచేసి.. రాతపరీక్షను నిర్వహిస్తారు. ఈ పరీక్షకు 150 మార్కులు. పార్ట్-1లోని జనరల్ ఆప్టిట్యూడ్‌కు 50 మార్కులు. జనరల్ మెంటల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, అనలిటికల్, కాంప్రహెన్షన్, న్యూమరసీ, డేటా ఇంటర్‌ప్రెటేషన్, జనరల్ నాలెడ్జ్ నైపుణ్యాలను పరీక్షించే విధంగా ప్రశ్నలు ఉంటాయి.

- పార్ట్-2లో టెక్నికల్ ఆప్టిట్యూడ్‌కు 100 మార్కులు. సంబంధిత విభాగానికి చెందిన టెక్నికల్/ ప్రొఫెషనల్ నాలెడ్జ్‌ను పరీక్షించే 100 ప్రశ్నలు ఇస్తారు. ఈ రాత పరీక్షలో జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రెండు పార్టుల్లోనూ 35 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు రెండు పార్టుల్లోనూ 30 శాతం సంపాదించాలి.

ఎంపికైన అభ్యర్థులకు మూలవేతనంతోపాటు డియర్‌నెస్, హౌస్‌రెంట్ అలవెన్స్, యాన్యువల్ బేసిక్ పే మీద 30 శాతం పెర్క్స్, రీఇంబర్స్‌మెంట్ ఆఫ్ మెడికల్ ఎక్స్‌పెన్సెస్, గ్రూప్ ఇన్సూరెన్స్, పీఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ.. మొదలైన సౌకర్యాలూ ఉంటాయి.



దరఖాస్తుకు చివరి తేదీ: 05.09.2023
వెబ్‌సైట్: www.bel-india.in

సన్నద్ధత

నోటిఫికేషన్‌లో పేర్కొన్న సిలబస్‌లోని అంశాలనే చదివి, సాధన చేయాలి. పార్ట్-1లో 50 ప్రశ్నలే ఉన్నప్పటికీ.. దీన్ని నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదు. ఎందుకంటే దీంట్లోనూ 35 శాతం కనీసార్హత మార్కులు సాధించడం తప్పనిసరి. ఈ పార్ట్‌లోని ప్రశ్నలు అభ్యర్థి తార్కిక, విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షించేలా ఉంటాయి.

- పార్ట్-2లో సంబంధిత విభాగానికి చెందిన.. టెక్నికల్/ ప్రొఫెషనల్ పరిజ్ఞానాన్ని పరీక్షించే 100 ప్రశ్నలు అడుగుతారు. చదివిన సబ్జెక్టుల నుంచే ఈ ప్రశ్నలు వస్తాయి కాబట్టి వాటి మీద గట్టి పట్టు సాధించాలి. ప్రధానాంశాలను పునశ్చరణ చేసుకుంటే ప్రయోజనం ఉంటుంది.
- బ్యాంక్, రైల్వే పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను సాధన చేయాలి.
- మాక్‌టెస్ట్‌లు రాయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. జవాబులను సరిచూసుకోవాలి. వెనకబడిన అంశాలపై దృష్టిని కేంద్రీకరించి వాటిని ఎక్కువగా సాధన చేయాలి.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్‌లో సీహెచ్ఎస్, ఫార్మసిస్ట్‌లు

వరంగల్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ పరిధిలోని ఈఎస్ఐ హాస్పిటల్/ డిస్పెన్సరీల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 9 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

★ సివిల్ అసిస్టెంట్ సర్జన్: 03 ★ డెంటల్ అసిస్టెంట్ సర్జన్: 01
★ ఫార్మసిస్ట్: 05

అర్హత: ఎంబీబీఎస్, బీడీఎస్, డీఫార్మసీ, బీఫార్మసీ.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ది జాయింట్ డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్, ఈఎస్ఐ హాస్పిటల్ క్యాంపస్, నర్సంపేట్ రోడ్, వరంగల్' చిరునామాకు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 28-08-2023.

వెబ్‌సైట్: https://peddapalli.telangana.gov.in/

ఎన్ఐఐఆర్ఎన్‌సీడీ-జోద్‌పుర్‌లో...

జోద్‌పుర్‌లోని ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంప్లిమెంటేషన్ రిసెర్చ్ ఆన్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ఐఐఆర్ఎన్‌సీడీ) 15 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్, ల్యాబొరేటరీ అటెండెంట్.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో 10వ/ 12వ తరగతి/ బ్యాచిలర్స్ డిగ్రీ/ ఇంజినీరింగ్ డ